# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిూస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం. 3/2021 తేది.18-12-2021

*"క్రిస్‌మస్, 2022 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో"*

కామ్రేడ్,

2021 సంవత్సరము ముగియనున్నది. 2020 మరియు 2021 వ సంవత్సరాలలో చాలా మార్పులు జరిగినవి. కరోణా పోతుందని నిర్ధారణకు వచ్చే సమయంలో క్రొత్త కరోనా పై ప్రచారం మొదలైంది. కావున మన జాగ్రత్తలో ఉండటం, వాక్సిన్ తీసుకోవడంలో అలసత్వం చేయరాదని విజ్ఞప్తి.

2) ఎన్.ఎఫ్.పి.టి.ఇ/ఎన్.ఎఫ్.టి.ఇ. అవిర్భవించి 24-11-2021 నాటికి 67 ఏళ్ళు పూర్తి చేసుకొని 68 వ సం॥లో అడుగుపెట్టినాము. ఆ సందర్భము పురస్కరించుకొని, హైదరాబాద్‌లో (6) ప్రదేశాలలో మన జెండాను ఎగురవేసాము. సర్కిల్ యూనియన్ ఆఫీసు మరియు సరూర్‌నగర్‌లో కా॥ బి. సునీత సర్కిల్ అధ్యక్షులు గారు జెండాను ఎగురవేయగా, బి.ఎస్.ఎన్.ఎల్. భవన్, సర్కిల్ ఆఫీసు వద్ద సర్కిల్ కార్యదర్శి జెండా ఎగుర వేశారు. టెలికమ్ భవన్‌లో కా॥ పరంజ్యోతి హెచ్.టి.డి. అధ్యక్షులు జెండా ఎగురవేశారు. అదే విధంగా సంగారెడ్డిలో కూడా మన జిల్లా కార్యదర్శి కా॥ ధనుంజయ రావు గారు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్మికులకు విప్లవాభివందనాలు.

3) 3వ వేజ్ రివిజన్ పై తేది. 03-12-2021న సమావేశము జరిగినది. దానిలో ముఖ్యంగా మేనేజ్‌మెంట్ వారు తయారు చేసిన స్కేళ్ళ వివరాలు (స్టాగ్నేషన్, మరియు వేజ్ లాస్ లేకుండా) కమిటీ మెంబర్స్‌కు ఇచ్చి వివరాలు తెలియజేశారు. స్కేల్స్‌లను 0% ఫిట్‌మెంట్ ప్రకారము చేసినారు. దానికి స్టాఫ్ సైడ్ వారు అంగీకరించలేదు. 5% పిట్‌మెంట్ ఇవ్వాలని తమ అభిప్రాయాలు కమిటీ ముందుంచినారు. ఈ రోజు వరకు బి.ఎస్.ఎన్.ఎల్.లో 33048 మంది నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు ఉన్నారు. వీరిలో 18553 మంది అబ్జార్బ్ అయినారు. 14495 మంది బి.ఎస్.ఎన్.ఎల్.లో రిక్రూట్ అయినవారు ఉన్నారని చెబుతు ఇప్పటి వరకు వి.ఆర్.ఎస్. తరువాత స్టాగ్నేషన్‌ల వివరాలు తెలియచేశారు. ఇప్పుడున్న వారిలో ఫస్ట్ స్టాగ్నేషన్‌లో 2134 మంది. సెకండ్ స్టాగ్నేన్‌లో 2351 మంది 3వ స్టాగ్నేషన్‌లో 1938 మంది ఉన్నారు. స్టాగ్నేషన్‌కు దగ్గరలో ఉన్నవారు 2784 మంది మరియు స్టాగ్నేషన్ లేనివారు 23841 అంటే స్టాగ్నేషన్‌లో ఉన్న వారి సంఖ్య 9207. 12 స్కేళ్ళలో ఎన్.ఇ.3లో (99%), ఎన్.ఇ.4లో (96%), ఎన్.ఇ.5లో (87%) లలోనే ఎక్కువ మంది స్టాగ్నేషన్‌లలో యున్నారు. 0% ఫిట్‌మెంట్‌తో స్కేల్స్ తేది. 01-01-2017 నుండి వచ్చినచో స్టాగ్నేషన్‌లు పోతావని మేనేజ్‌మెంట్ తెలియచేసింది. స్కేల్స్ మారినచో కొంత వరకే లాభం ఉండును కానీ మనము ఆశించినంత ఉండదు అనేది సత్యం. కేంద్ర ప్రభుత్వం మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మొండితనము అడ్డంకిగా మారింది. ముఖ్యంగా పెన్షన్ కంట్రిబ్యూషన్ పై భిన్న అభిప్రాయాలున్నావి. స్కేల్స్‌లో మ్యాగ్జిమం పెరిగినచో పెన్షన్ కంట్రిబ్యూషన్ సమస్య జటిలంగా మారుతుందని మేనేజ్‌మెంట్ అభిప్రాయపడుతుంది. కావున వేజ్ రివిజన్‌ను 5% ఫిట్‌మెంట్‌తో ఇచ్చుట ఇబ్బందిగా వుంటుందని మేనేజ్‌మెంట్ తెలియచేసింది. వాస్తవాలు గ్రహించకుండా, మన పోరాటపటిమను అంచనా వేయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారికి ఒక మనస్కారము. వేజ్ రివిజన్‌పై తదుపరి సమావేశము జనవరి 3వ వారంలో జరుగునని తెలియచేసారు.

4) ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేయటానికి మ్యాన్ పవర్ గూర్చి తేది. 23-11-2021న కార్పోరేట్ ఆఫీస్ ఆర్డర్ ఇచ్చింది. వి.ఆర్.ఎస్. కన్న ముందు ఎగ్జిక్యూటివ్‌లు 92503, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 2,72,463 బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్నారు. వి.ఆర్.ఎస్. తర్వాత మంజూరైన పోస్టులు ఎగ్జిక్యూటీసు 36101 నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 35341 అంటే ఇప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్.కు 71442 మంది ఉద్యోగులు అవసరమని చెప్పారు. కానీ బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్నవారు 24402 ఎగ్జిక్యూటివ్‌లు, 32551 నాన్ ఎగ్జిక్యూటివ్‌లున్నారని చెప్పారు. నాన్ టెర్రిటోరియల్ సర్కిల్స్‌లను లెక్కలోనికి తీసుకుంటే మన ఉద్యోగుల సంఖ్య ఈ రోజుకు 63373 అని తెలిసింది. అంటే బి.ఎస్.ఎన్.ఎల్. లెక్కల ప్రకారము 8069 మంది కావాలి. కానీ రిక్రూట్‌మెంట్

లేదు, కారుణ్య నియామకాలు లేవు, ఇవి చేయాలని ఎంత చెప్పిన మేనేజ్‌మెంట్ పట్టించుకొనుట లేదు. కావున ఔట్ సోర్సింగ్ విధానానికి ప్రాముఖ్యత నిచ్చుట చూస్తున్నాము. కావున రాను రాను పరిస్థితి జఠిలంగా మారుతుందని తెలుస్తుంది. 4 జి ని బి.ఎస్.ఎన్.ఎల్. లో తేవాలని మేనేజ్‌మెంట్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇంతలో మన మంత్రి వర్యులు పార్లమెంట్‌లో ప్రకటన చేస్తూ 2022 సెప్టెంబర్ వరకు 4 జి బి.ఎస్.ఎన్.ఎల్.లో వస్తుందని చెప్పారు. కానీ అప్పటికి 5 జిని ప్రైవేట్ ఆపరేటర్లు తెచ్చుకొని ముందుకు వెళ్తుంటారు. ఇది ప్రభుత్వ విధానము అని తెలుస్తుంది. బి.ఎస్.ఎన్.ఎల్.లో పరీక్షలు (టి.ఎం., జె.ఇ,జె.టి.ఓ మొ॥వి) నిర్వహించుటకు రాష్ట్రాల వారిగా ఖాళీలు తెలుసుకుంటున్నామని కార్పోరేట్ ఆఫీస్ తెలియచేసింది. కావున పరీక్షలు జరుగగలవని ఆశిద్దాము.

(సి) తేది. 01-12-2021 రోజున లోకసభలో మన మంత్రి వర్యులు బి.ఎస్.ఎన్.ఎల్. మరియు ఎం.టి.ఎన్.ఎల్. యొక్క ఆస్తుల విలువల గురించి తెలియచేసారు. బి.ఎస్.ఎన్.ఎల్.కు 89878 కోట్ల ఆస్తులున్నాయని, ఎం.టి.ఎన్.ఎల్.కు 3252 కోట్ల ఆస్తులున్నాయని తెలియజేశారు. (ఆస్తులు అంటే లాండ్స్, బిల్డింగ్స్, సామ్రాగి, టవర్స్, సెటిలైట్లు, కంప్యూటర్లు మొ॥వి).

5) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశము తేది. 11-12-2021న కా॥ వి. శ్రీరాంరెడ్డి గారి అధ్యక్షతన ఫిల్మ్ భవన్‌లో జరిగినది. ముందుగా పాత ఎక్స్ఛేంజ్, ఆవరణలో జెండా వందన కార్యక్రమము మరియు యూనియన్ (బిల్డింగ్ మారటం వలన) ఆఫీసు ప్రారంభించడమైనది. ఆ తరువాత ఫిల్మ్ భవన్‌లో సమావేశము జరిగింది. కా॥ నాగభూషణా చారి ఎ.డి.ఎస్. అతిధులకు స్వాగతం పలికారు. కా॥ లింగాచారి జిల్లా కార్యదర్శి, జిల్లా పరిస్థితులు, సమస్యలపై వివరణ ఇచ్చారు. ఈ సమావేశానికి సుమారు 50 మందికి పైగా సభ్యులు హాజరైనారు. వీరితో పాటు కా॥ బి. సునిత, సర్కిల్ అధ్యక్షులు, కా॥ వి.కె.ముత్తూ జిల్లా కార్యదర్శి హైదరాబాద్, ఎ. సోమారెడ్డి సర్కిల్ శాఖాధికారి, కా॥ మనోజ్ కుమార్, ఎ.సి.ఎస్., కా॥ వేణు గోపాల కృష్ణ, సహాయ నిర్మాణ కర్యదర్శి మరియు కా॥ సి.హెచ్. వేణుగోపాల్ రావు గారు, కా॥ మహేష్ గారు (సీనియర్ కామ్రేడ్‌లు), కా॥ ఎన్. సురేందర్ ఆర్.జె.సి.ఎమ్.సభ్యులు కూడా హాజరై ప్రసంగించారు. జిల్లా యూనియన్ అతిధులందరిని పూలమాల మరియు శాలువతో గౌరవించారు. సర్కిల్ కార్యదర్శి బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితి, 3వ వేజ్ రివిజన్ పరిస్థితి, ప్రమోషన్ పాలసీ, పరీక్షలు మరియు కారుణ్య నియామకాలపై పరిస్థితిని వివరించారు. కా॥ వి. శ్రీరాంరెడ్డి గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

6) ఆంధ్రప్రదేశ్ 2వ సర్కిల్ మహాసభలు డిసెంబర్ 13, 14 తేదీలలో తిరుపతి పట్టణములో కా॥ చక్రవర్తి గారి అధ్యక్షతన జరిగినవి. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి, జాతీయ కార్యదర్శులు హాజరైనారు. ఈ సమావేశములో కా॥ సి.హెచ్. చంద్రశేఖర్ రావు గారు అధ్యక్షులుగా, కా॥ కె. అంజయ్య గారు సర్కిల్ కార్యదర్శిగా మరియు కా॥ సుభాని గారు సర్కిల్ కోశాధికారిగా ఎన్నికైనారు. వారికి తెలంగాణ సర్కిల్ శుభాభివందనములు తెలియచేస్తున్నది.

7) హెచ్.టి.డి.బి.ఎస్.ఎన్.ఎల్. బ్రాంచి వార్షిక సమావేశము తేది. 16-12-2021 న కా॥ రజాక్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు, సర్కిల్ కార్యదర్శి, కా॥ కె. సోమారెడ్డి మరియు సి.హెచ్. వేణుగోపాల్ కృష్ణ గారితో సహా సుమారుగా 40 మంది సభ్యులు హాజరైనారు. 2021-23 సంవత్సరానికి కా॥ రజాక్ గారు అధ్యక్షులుగా, కా॥ బి. సునీత గారు బ్రాంచ్ కార్యదర్శిగా, కా॥ సత్యనారాయణ గారు ట్రెజరర్‌గా ఎన్నికైనారు. సర్కిల్ యూనియన్ వారికి శుభాభివందములు తెలియజేస్తుంది.

8) 2022 కు సంబంధించిన క్యాలెండర్లు ఆర్.టి.సి.లోని కార్గో ద్వారా తేది. 17-12-2021న జిల్లా కార్యదర్శులకు పంపించడమైనది. కావున జిల్లా కార్యదర్శులు తీసుకోగలరని విజ్ఞప్తి. ఇవి ప్రింట్ చేయుట మరియు పంపించుటలో కా॥ ఎన్. వెంకటేశ్వర్లు, కా॥ ఎ. సోమారెడ్డి గార్లు సహకరించినారు. వారికి కృతజ్ఞతలు.

*ఉద్యమాభివందనములతో...*

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.